వసంత మాసం...

అర్ధరాతిరి...

పౌర్ణమి జాబిలి...

వెన్నెల మయూఖాల జోరు...

శీతల సమీరాల హోరు...

జాబిలి మయూఖాలు మన్మథ విరితూపులై హృదయ లోతులకంటా నాటుకుని ప్రేయసి జ్ఞాపకాల మధురమల్ని ఇంజెక్టు చేస్తున్నాయి.

ఆరుబయట మంచంపై అసహనంగా అటూ, ఇటూ దొర్లుతున్నాడు సంజయ్.

హిమఝురులతో తడిసిన వెన్నెల చల్లగా... అచేతన జగత్తును మృదువుగా స్పృశిస్తోంది.

అంత శీతల పండువెన్నెలా భయంకర కీలాగ్నియై అతని శరీరాన్ని నిలువునా కాల్చేస్తోంది... ఆసిడ్‌తో కడుగుతున్నట్టు.

వైట్‌క్వీన్ సువాసనలు వాస్తవాల పెనుగాలులై అతని ముక్కుగుండా దూసుకుపోతున్నాయ్...

కీచురాళ్ళ రొద పెనుతుఫాను హోరు అయి అతని కర్ణభేరిని చిల్లులు పొడుస్తోంది.

తట్టుకోలేక పోతున్నాడతను.

అతని పిడికిళ్ళు మంచాన్ని గట్టిగా కొడుతున్నాయి. భయంకరమైన ఒంటరితనం అతన్ని పిచ్చివాడిని చేస్తోంది.

ఆ దుర్భర పరిస్థితిని భరించడం అతని చేత కావడంలేదు.

ఎందుకు... ఎందుకు... తాను ప్రేయసి జ్ఞాపకాలనుండి దూరం కాలేక పోతున్నాడు. ఎందుకు... గత జీవితా మధురిమల్ని వాస్తవిక చషకంలో పోసుకుని చేదువిషంగా మార్చుకుని తాగుతున్నాడు... ఎందుకు...?

చెలియ... కాదు...కాదు... దేవత...అమృత వర్షిణి... అద్భుత శిల్పం... ఏకాంత తడబాటు... నగ్న శరీరాలు...వణుకుతున్న పెదాలు... మెలి



తిరుగుతున్న నాలుక... మధార్ఘురులు చలిని సైతం మండిస్తూ వెచ్చని గుండెలు... అమాయకమైన చెలియ మనస్సు... నిష్కల్మష ప్రేమ... అమరమైన అనురాగాలు... అద్భుతమైన అనుభూతులు... లోయర్ మానేరు డామ్... బిర్లా ప్లానిటోరియం...వరంగల్... అలసిన మనసులు... కలిసిన మనసులు... ఆత్మల సంగమం... మేడ్ ఫర్ ఈచ్ అదర్.

## LIFE OF SMALL PARADISE

"దనేళ్ళ...' వాస్తవాల అణుబాంబు...కాలం చేతులగుండా... 'నేను నీదాన్నేనయ్యా...' చెవుల్లో శీతల సమరాల వెక్కిరింత... హృదయంలో తీపి బాసల విచ్చుకత్తులు...

దొర్లుతున్నాడతను... పొర్లుతున్నాడతను... అటునుండి ఇటూ... ఇటునుండి అటు... అటూ ఇటూ... ఇటూ ...అటూ...

ఎలా... ఎలా తట్టుకోవాలి ఈ భయంకర కాళ రాత్రిని ... జాబిలీ వెక్కిరించకు... మేఘమాలా గేలిచేయకు... జాలి చూపకు.

కన్నీళ్ళయినా రావేమి...

కన్నీళ్ళా కన్నీళ్ళా రావమ్మా... కాస్తంత బాధకొని పోవమ్మా..."

అబ్బ... ఇంత భయానక స్థితిలో కాస్తంత...పిసరంత కావాల్సిన కొండంత ఓదార్పులో చిటికెడంత అందించేవారుంటే ఎంత బావుండేది... గుండెల్లో గిరగిరా తిరుగుతున్న భయంకర ఆవేదనా మడుటను కన్నీళ్ళరూపంలో బయటకు తెప్పించే ఒకానొక ఆత్మీయ మూర్తి...ఎవరైనా... వెల్‌కం...

లేచాడతను.

జుట్టు పీక్కుంటున్నాడు.

'ఆహ్హా...' తట్టుకోలేనంత బరువున్న పర్వతమేదో తన హృదయంపై ఉన్నట్టు దుర్భరంగా మూలుగుతున్నాడు.

కన్నీళ్ళు కార్చని కళ్ళని... పొడిపొడి వెక్కిళ్ళని పదే పదే మలుముకుంటున్నాడు...

చేతులు వణుకుతున్నాయ్... శరీరం అసహనంగా కదులుతుంది... కాళ్ళు పూల మొక్కల్ని తొక్కేస్తున్నాయ్...

కనీసం ఒక్క ఆత్మీయవ్యక్తీ... తన బాధల్ని కాస్తంతైనా అర్థం చేసుకుని 'ఊరుకో సంజూ...' అన్న చిన్నమాట కళ్ళతో చెప్పే ఒక్కవ్యక్తీ లేదేం... ఉన్న ఒక్కదేవతా ఈ హిపోక్రిటిక్ సొసైటీకి నన్ను 'హామర్ త్రో'లా విసిరేసి... విస్తుపోయేంగా రోదిస్తూ...కన్నీళ్ళు సైతం కార్చలేని దుర్భరస్థితిలో... దూరంగా... సుదూరంగా... ఇంకెప్పటికీ కలవనంత సుదూరతీరాల్లో కట్టుబాట్లతో కట్టబడ్డ చేతుల్ని చాచడానికీ వీల్లేక భయంకర రోదనంతో గుండెల్ని పిండుకుంటూ ఉండిపోయింది.

తరువాత... తాను ఎంత మందికి దగ్గిర కావాలని చూశాడు... ఒక్కరైనా తనని ఆదరించరేం... కాదేమో... ప్రేయసి జ్ఞాపకాలను కలుపుకుని తన చుట్టూ గిరగీసుకుని ఉన్న తను మాట్లాడే ప్రతిమాటా కృతకంగానే కన్పిస్తుందేమో ఇతరులకు...

మొన్నటికి మొన్న తన బాల్యస్నేహితుడు సురేష్‌గాడు... వాడికి గుండెల్లో బాధనంతా చెప్పుకుని ఆశగా ఎదురుచూస్తుంటే... 'ఒరేయ్ ఫూల్ నీ బొంద ప్రేమా... నా బొంద బాధ... ఏడుపు... వెధవా... వాస్తవాల్లో జీవించు... నో లవ్...ఓన్లీ లస్ట్...

దొంగ బాడ్‌ఖావ్‌గాడు ఏమిటి వాడు మాట్లాడింది.

వాడేకాదు ఎంతమందని... చివరికి ముగ్గురు పిల్లల తల్లి అరుంధతికూడా...

నో... నాకు ఆత్మీయులు లేరు జవరాలి జ్ఞాపకాలు తప్ప...

కాని... కాని ఈ రాత్రి...ఎలా... ఎలా... ఎలా... గడపాలి. ఈ కాళ రాత్రిని బయటకొచ్చాడు సంజయ్.

కసిగా కిక్ కొట్టి శరవేగంతో పరుగెత్తించాడు బైకుని...

ఎటు ఎటు వెళ్లాలి... తన గాథ వినడానికైనా... పూర్తిగా వినడానికైనా ఒక వ్యక్తి దొరకాలి... ఎంత డబ్బైనా ఇస్తాను...

కరెక్ట్...

మెహందీ...

బైకు ఊరవతల దారి పట్టింది.

గుడిసెలు...ఎన్నో గుడిసెలు... గుడిసెల ముందర పడతులు.

సాంప్రదాయాల పైటను నేలకు జార్చి...

అలవాటైన ఈలల్ని పెదాల మధ్యనుండి రాల్చి...

కళ్ళల్లో కృత్రిమ కాంతుల్ని నింపుకుని...

పెదాలపై వెగటు నవ్వుల్ని పులుముకుని...

ఒక గుడిసెముందు... పడతి... ఏ ఆరాటమూలేక... ఏ అలంకరణలేకా... ఏ ఆకర్షణాలేక... వికృతంగా... నల్లగా... జుగుప్సగా...

'వస్తావా...' పిలిచాడు...

లేచి నిలబడింది. బైకు వెనకాల కూచుంది.

శరవేగంతో ఆ ఇద్దర్ని మోసుకొచ్చి ఇంటిలో దింపేసింది బైకు...

ఇంటిలోకి వెళ్ళాడు... ఆమెని రమ్మని పిలిచాడు...

ఆమె వచ్చింది. బెదురు ముసుగేసుకున్న నిర్భీతితో...

"సోఫాలో కూర్చో..." అన్నాడు.

కూర్చుంది కాజువల్‌గా...

"చూడూ..." కాసేపు ఆగాడు.

"నేను ఒక కథ చెపుతాను..."

ఆమె కళ్ళల్లో ఆశ్చర్య వీచికలు...

'వాస్తవమే... నాకథే... విను పూర్తిగా విను... ప్లీజ్... విధిరక్కసి నా ఆశల్ని ఆనందాల్ని ఎలా నమిలి మింగేసిందో విను... ప్లీజ్ ఇంతకు మించి నాకేం అక్కర్లేదు..." అవసరంకోసం చేస్తున్న అభ్యర్థన.

కన్నీటి సిరులు

బెజ్జారపు వినోద్ కుమార్

## సెక్సీ సోనమ్స్ హీరో!



అక్షరాలా సెక్సీగాళ్ సోనమ్... తన బోయ్ (ఫ్రెండ్‌ని ఎవరికీ కన్పించకుండా దాచేస్తుందట. ఎట్టకేలకు కనుక్కుంటే ఆ జాతకుడు ఢిల్లీలోని పెద్ద వ్యాపారవేత్త ఏకైక సంతానమని తేలింది. చిత్రపరిశ్రమలో "హీరోలు" కాదవా అన్న ప్రశ్నకు... 'వాళ్లు నా కంటికి ఆనరు' అని జవాబిచ్చింది. సోనమ్‌కు అందంతో పాటు "ముందుచూపు" కూడా ఎక్కువే అని తెలుస్తోంది.

ఆమె కళ్ళల్లో ఆశ్చర్యం పెదాలపైకి జారింది.

"నన్ను సిగరెట్లతో కాల్చావా..."

"ఊహూ..."

"బ్లేడ్లతో కొయ్యవూ..."

'లేదు...'

"పళ్ళతో కొరుకవూ..."

"..............................."

"ఫోర్క్‌తో కెలకవూ..."

ఆశ్చర్య పోతున్నాడతను.

"ఏ మాత్రం అందంలేని విటులకు సహాయపడేది ఈ విధంగానే... నన్ను కోరే ప్రతి మగాడు నా శరీరాన్ని భయానకంగా హింసించేవాడే... వారికి నా మనస్సు అక్కర్లేదు... నేను అరిచే అరుపులు కావాలి వారికి ... నా శరీరం చిందించే రక్తం కావాలి వారికి. నా మెహందీ జీవితంలో మొదటిసారిగా తారసపడ్డ విచిత్ర వ్యక్తి. మీరు..."

చాలా సేపటివరకు మౌనంగా ఉండిపోయారిద్దరూ...

"చెప్పండి మీరు చెప్పాల్సింది" ఆమె కళ్ళల్లో క్యూరియాసిటీ... కంఠంలో ఆతురత చెప్పడం మొదలెట్టాడతను. ఆనకట్టని దాటిన ఉప్పెనలా...

అతని గొంతునుండి మాటలు వెలువడుతున్నాయ్... మదిలో నిక్షిప్తమైపోయిన తీపి జ్ఞాపకాల ప్రతిరూపంలా... చేదు జ్ఞాపకాల ప్రతిబింబంలా... తీపి చేదుల కలయికలా...

ఒకటి...

రెండు...

మూడు...

నిముషాలు, గంటల మైళ్ళురాళ్ళను దాటుకుంటూ కాలశకటం పరుగెడుతూనే ఉంది.

చెప్పాల్సిందంతా చెప్పి ఆపేసాడతను.

"నీకేం బోర్ కొట్టించలేదుకదా..." అడిగాడతను.

ఆమె మొహంలోకి చూసాడు ఆ మొహంలో భావాలు విచిత్రంగా కనిపిస్తున్నాయ్... ఆశించిన ఓదార్పు దుఃఖం... ఏదీ... అయినా ఎందుకుంటాయ్ డబ్బు తీసుకుని తిన్నదికదా...

అయినా ఆమె మొహంలో ఏదో అర్థంకాని భావం...ఓదార్పు... సానుభూతి ప్రేమ... అనురాగం... ఆత్మీయత... ఆప్యాయత... దుఃఖం ఆతురత... ఉద్వేగం... అన్ని కలగా పులగంగా కలిసిపోయి ఉన్నాయా...... ఏదైనా ఒక భావం కనబడితే ఎంత బావుంటుంది.

తనని తాను పరీక్షించుకున్నాడు.

గుండెల్లో ఆవేదనను కాస్తంతైనా మాటల రూపంలో బయటకు చిమ్మినట్లు ఉన్నాడు తను...

"నీకెంత డబ్బివ్వాలి?"

ఆమె చప్పుడు చేయలేదు.

"ఇదిగో ఇది ఉంచు..." యాభై రూపాయల నోటు ఉంచాడు ఆమె చేతిలో. ఆమె మొహంలో ఇంకా అలాగే... ఏమాత్రం అర్థంకాని భావాలు... కాసేపు మౌనంగా గడిచింది.

"కూచో కాఫీ పెట్టి వస్తాను..." అంటూ లోపలికి వెళ్ళాడతను.

నిముషాలు గడిచాయి.

కాఫీ తీసుకొని వచ్చాడు సంజయ్.

సోఫా ఖాళీగా కనిపించింది.

సోఫాలో...

తానిచ్చిన యాభై రూపాయలనోటు... పక్కనే మరో వందరూపాయల నోటు...

ఆతురతగా వెళ్ళి చూసాడు సంజయ్.

వందరూపాయల నోటు చేతిలోకి తీసుకున్నాడు.

పచ్చిగా...

కన్నీళ్ళతో తడిసిపోయి ఉంది.

ఒక్క క్షణం దాన్ని పరీక్షగా చూశాడు... ఎన్నో ఎన్నో విచిత్రమైన భావాలు ఆ నోటులో కనిపించాయి.

కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

ఏడుస్తున్నాడతను... వెకి వెక్కి ఏడుస్తున్నట్టు... గుండెల్లో గడ్డకట్టుకుని ఉన్న ఆవేదనని కరిగించి కళ్ళగుండా చిమ్ముతున్నాడతను.

తెల్లారుతోంది.

ఏడుస్తూనే ఉన్నాడతను...

తమస్సుపై ఉషస్సు తెల్లని వెల్ల వేయడానికి ఆయత్తం అవుతోంది...

కన్నీళ్ళు కాల్వలై పారుతూనే ఉన్నాయి.

అతనికి అలాంటి భయానక కాళరాత్రిలు ఎన్నో... ఎన్నో...ఎన్నో... ఎన్నో... ఎన్నో... ఎన్నెన్నో...

..............................

..............................

అతనికి ఆ క్షణాన తెలియదు.

ఆ రాత్రి తనకు లభించిన ఊహాతీత అనుభూతిని తట్టుకోలేని ఆ స్త్రీ శవం మెహందీ మధ్యలో బావిలో తేలుతోందని...

